AP POSTAL H/RMY/101/2018-20
తెలుగు దినపత్రిక

కోస్తా ఎన్‌కౌంటర్

సంపుటి : 3 సంచిక : 216 | శుక్రవారం, జనవరి 11, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com | Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-
Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam



సైన్యంలోకి అలాంటి వారిని అనుమతించం

దిల్లీ: సైన్యంలో స్వలింగ సంపర్కులను అంగీకరించమని భారత ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ వెల్లడించారు. వార్షిక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రావత్‌ను విలేకరులు ఈ అంశంపై ప్రశ్నించగా ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. భారత సైన్యం కొన్ని నిబంధనలకు లోబడి ఉంటుందని, సైన్యంలో స్వలింగ సంపర్కులను అనుమతించమని అన్నారు. గత ఏడాది సుప్రీంకోర్టు స్వలింగ సంపర్కం నేరం కాదని తీర్పు చెప్పిన సంగతి తెలిసిందే. అయితే సైన్యం విషయంలో ఇది పనిచేయదని రావత్ పేర్కొన్నారు. చట్టం కంటే ఆర్మీ ఎక్కువేం కాదు.. కానీ రాజ్యాంగం తమకు కొంత స్వేచ్ఛ ఇచ్చిందని అన్నారు. 'మేము అంత ఆధునికంగా, పాశ్చాత్యంగా ఉండలేం. ఎల్‌జీబీటీ అంశం సైన్యంలో అంగీకారయోగ్యం కాదు' అని రావత్ వెల్లడించారు. ఆర్మీ చట్టం ప్రకారమే తాము ఇంకా నడుచుకుంటున్నామని చెప్పారు. గత ఏడాది సెప్టెంబరులో సుప్రీంకోర్టు స్వలింగ సంపర్కం నేరం కాదని చరిత్రాత్మక తీర్పు చెప్పిన సంగతి తెలిసిందే. సమానత్వ హక్కును అది ఉల్లంఘిస్తోందంటూ 158ఏళ్ల నాటి చట్టాన్ని కోర్టు కొట్టేసింది. అయితే తీర్పు వెలువడిన సమయంలో కూడా రావత్.. ఆర్మీ విషయంలో ఇలాంటివి క్షమార్హమైనవి కావని సైన్యాన్ని హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. ఆర్మీ విషయంలో ఈ తీర్పును అమలు చేయడంపై ఆలోచించాల్సిన అవసరం ఉందని మిలిటరీ న్యాయ నిపుణులు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి ఆర్మీ నిబంధనల్లో ఎలాంటి తేడా ఉండదని చెప్పారు.

మోడీ మార్క్.. ఓబిసి షాక్



ఓబిసి గన్‌షాట్‌కు..మొత్తం రాజకీయం కకావికలమైంది. మోదీ మార్క్ దెబ్బకు..అన్ని పార్టీలకు మైండ్ బ్లాక్ అయింది. ఒక్క దెబ్బకు.. బోలెడు పిట్టలు అన్నట్లుగా అగ్రవర్ణాలకు పది శాతం రిజర్వేషన్ల ప్రకటనతో ఆయా రాష్ట్రాల్లో రిజర్వేషన్ల ఉద్యమాలు అటకెక్కే పరిస్థితులు ఏర్పడ్డాయి.

కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ ప్రతినిధి :
ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన మార్క్ రాజకీయాన్ని చూపించారు. రాబోయే ఎన్నికల్లో కొన్ని వర్గాల ఓటర్లను ఆకర్షించడంకోసం తనను విమర్శలకు గురిచేసే అంశాలను పక్కదోవపట్టించి రిజర్వేషన్లతో రాజకీయకం చేద్దామనుకొనే ప్రత్యర్థిపార్టీలకు గట్టిషాకిచ్చారు. ఎప్పటి నుంచో ఒబిసి రిజర్వేషన్‌పై పెండింగ్‌లో ఉన్న పెలును దుమ్ముదులిపారు. ఆగమేఘాలమీద కేంద్ర క్యాబినేట్‌లో చర్చించి ముగింపుదశకు చేరుకున్న బిల్లును పార్లమెంటు ఆమోదంకోసం పెట్టడం ద్వారా దేశ వ్యాప్తంగా కొత్త చర్చకు తెరతీసారు నరేంద్రమోడీ.
రాజకీయాలలో ఎప్పుడు ఏంజరుగుతుందో చెప్పలేం... అది మంచైనా కావచ్చు... చెడైనా కావచ్చు... తమకు అనుకూల వాతావరణాన్ని మార్చుకోవడానికి రాజకీయా పార్టీలు ఏదో ఒక అంశం తెరమీదకు తెస్తుంటారు. జిమ్మిక్కులతో ఓటర్లను ప్రభావితంచేసే చర్యలు అధికారపార్టీలు ఎప్పుడూ ఆఖరి అస్త్రాలుగా మార్చుకుంటాయి. కొన్ని వర్గాలకు అనుకూలంగా చేపట్టి వాటిద్వారా రాజకీయ లబ్ధి పొందడం కోసం ప్రయత్నిస్తుంటాయి. ఇప్పుడు తీసుకువచ్చిన ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేదల కోసం ఏర్పాటు చేసిన ఒబిసి బిల్లు కూడా అదేకోవకి వస్తుంది.. కానీ మోడీ చేసిన ఈప్రయత్నం మాత్రం బిజెపికి ఎంత వరకూ లాభిస్తుందో అన్న ప్రశ్న పక్కన పెడితే వచ్చే రిజర్వేషన్ల కోసం ఉద్యమించేవారిని, రిజర్వేషన్ల హామీలతో రాజకీయం చేద్దామనుకొనే రాజకీయపార్టీలను మాత్రం డైలమాలోకి నెట్టేసారని చెప్పవచ్చు. ఎప్పటి నుంచో నరేంద్రమోడీని టార్గెట్ చేస్తూ ప్రతిపక్షాలు విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతున్నాయి. నోట్ల రద్దు, జిఎస్‌టి వంటి సంచలనాత్మక నిర్ణయాలతో పాటు రఫెల్ ఒప్పందం వంటి - మిగతా 2లో..

- అగ్రవర్ణాల రిజర్వేషన్స్‌కు చెక్
- 10 శాతంతో ఉపశమనం
- రాష్ట్రాల్లో రిజర్వేషన్ల ఉద్యమాలపై నీళ్లు
- అన్ని పార్టీలకు పచ్చివెలక్కాయ
- మెజార్టీతో ఆమోదించక తప్పని పరిస్థితి

జనసేనకు వారే ప్రధాన బలం : పవన్



కోస్తాఎన్‌కౌంటర్, విజయవాడ :
టిడిపి, వైసిపి తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్‌కు అధికారం కోసం ఆరాటమే తప్ప ప్రజా సంక్షేమం పట్టదని విమర్శించారు. గురువారం ఆయన కడప జిల్లా జనసేన పార్టీ నేతలతో విజయవాడలోని పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత జగన్ - మిగతా 2లో..

కోడిపందాలపై యాక్షన్ టీం

- గ్రామాల్లో ముందస్తు బైండోవర్ కేసులు నమోదు
- కోడి పందాలు గుండాటలు జరిగితే కఠిన చర్యలు తప్పవు
- ఎస్పీ విశాల్ గున్నీ



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం :
సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో కోడి పందాలు అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదంతో అణిచివేయాలని జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా ప్రజలందరూ వారి బంధువులు స్నేహితులతో ఆనందంగా జరుపుకోవాలని ఏటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు పాల్పడిన ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ తెలిపారు. జిల్లా కలెక్టర్ 144 సి ఆర్ పి సి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఈ ఉత్తర్వులు జనవరి 7 నుంచి జనవరి 24 వరకు అమల్లో ఉంటాయని ఇప్పటికే కోడి - మిగతా 2లో..





ఆర్ధిక లోటు ఉన్నా.. ఆగని 'సంక్షేమం'

ఎపి శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం

కోస్తాఎన్‌కౌంటర్, ఆలమూరు :
రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గ ప్రజలందరినీ అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి (ఇన్-ఛార్జ్) చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు. 6 వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం ఆలమూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నాడు లేని విధంగా అభివృద్ధి జరుగుతోందని, ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. ప్రజావసరాలు తీరుస్తూ పాలన ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రం విడిపోయిన నాటికి 16 వేల కోట్లు రూపాయలు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రభుత్వం రూపొందించిన పథకాలు అన్నీ యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం సహకరించి అన్ని పథకాలు అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా చేపడుతున్న ప్రాజెక్టులు పనులన్నింటినీ సకాలంలో పూర్తి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు - మిగతా 2లో..

పందెం కోడి.. పౌరుషం



మరి కొద్ది రోజులు.. కాదు కాదు.. మరి కొన్ని గంటల్లో సంక్రాంతి కోడి పందెం ప్రారంభంకానున్నాయి. ఒక పక్క పందాల రాయుళ్లు బరులు సిద్దం చేసేశారు. వాటికి కావాల్సిన రంగులు హంగులతో తీర్చిదిద్దేశారు. మరో పక్క పందెం పుంజులు సిద్దంగా ఉన్నాయి. ఎప్పుడెప్పుడు బరిలోకి దిగి రాజుగారికి బహుమతిగా 'కౌజా' ఇద్దామా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. కత్తులు కట్టుకుని కొక్కొరొకో అంటున్నాయి. దీనికి ముందు.. అదేనండి మన తెల్లచొక్కాలు రిబ్బన్ కటింగ్‌లు చేసేందుకు రె'ఢీ'గా ఉన్నారంటే అతియోశక్తికాదు. మొత్తం మీద ఈ ఏడాది సంక్రాంతి పండుగ ముసుగులో గెలిచినా.. ఓడినా కోడి పందెమే విజేతగా నిలవనుందని చెప్పవచ్చు.

కోస్తా ఎన్‌కౌంటర్, భీమవరం :
సంక్రాంత్రి అంటే ముందుగా గుర్తుకొచ్చింది గోదావరి జిల్లాలే అందులోనూ పశ్చిమ గోదావరి జిల్లాకు పండగ సంబరాలను వీక్షించడానికి దేశ విదేశాల నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై పట్టణాల నుండి అనేకమంది సొంత గ్రామాలకు విచ్చేస్తారు. సంక్రాంతి సంప్రదాయం పేరుతో నిర్వహించే కోడిపందాల కోసం పశ్చిమగోదావరి జిల్లాలో సర్వం సిద్ధమైంది. కోడి పందాలపై నిషేద ఆంక్షలు - మిగతా 2లో..

- సంక్రాంతి సంబరాలకు ముస్తాబైన భీమవరం
- కోడి పందాలకు సిద్ధమవుతున్న బరులు
- ఆంక్షలతో అడ్డుకుంటామంటున్న ఖాకీలు
- సంప్రదాయాలకు ఓటేస్తామంటున్న ఖద్దరు పెద్దలు
- గెలిచినా ఓడినా 'పందెమే' విజేత

పోలీసులపై హత్యాయత్నం కేసు కొట్టివేత

- పుష్కరం తర్వాత వెలువడిన తీర్పు
- బొమ్మూరు పోలీసు స్టేషన్‌పై ఆటో డ్రైవర్ల దాడి కేసు
- ముద్దాయిల తరపు పోరాడిన ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం క్రైం :
బొమ్మూరు పోలీసు స్టేషన్‌పై ఆటో డ్రైవర్లు చేసిన దాడికి సంబంధించిన కేసును మంగళవారం కోర్టులో న్యాయమూర్తి కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. అప్పట్లో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 213ను రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లు ఆందోళన నిర్వహించారు. ఆర్టీవో అధికారులు, పోలీసులు ఆటో డ్రైవర్లపై ఇష్టారీతిగా వేస్తున్న భారీ జరిమానాలు ఉపసంహరించుకోవాలని కోరుతూ లాలాచెరువు జంక్షన్‌లో హైవే మీద రాస్తారోకో నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ రహదారిపై ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆగిఉన్న ప్రభుత్వ, ప్రైవేటు వాహనాల మీద దాడులు జరిగాయి. ఆస్థినష్టంతోపాటు కొంత మంది ప్రజలకు, పోలీసులకు గాయాలయ్యాయి. ఆ సమయంలో ఆటో డ్రైవర్లను అరెస్ట్ చేసి బొమ్మూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా ఆటోడ్రైవర్లు దాడికి పాల్పడినట్లు పోలీసులు కేసులు నమోదు చేసారు. - మిగతా 2లో..

శ్రీ భక్తాంజనేయ స్వామి వారి జాతర మహోత్సవాలకు సర్వం సిద్ధం

కోస్తా ఎన్‌కౌంటర్, అనపర్తి ప్రతినిధి : కుతుకులూరు శ్రీ భక్తాంజనేయ స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా 15 వ తేదీ మధ్యాహ్నం ముగ్గులు పోటీలు, స్టార్ మహిళ, సాయంత్రం ఘటోత్కచుడు తిండి పోటీలు ఏర్పాటు చేసామన్నారు.అలాగే 16వ తేదీ మధ్యాహ్నం గాలిపటాలు పోటీ, స్లో బైక్ రేసింగ్ పోటీలు జరుగుతాయన్నారు. 17వ తేదీ రాత్రి చిన్న పిల్లలకు డాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజస్తామని తెలిపారు.భక్తులంతా ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని, జాతర మహోత్సవాలను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.పోటీల్లో పాల్గొనేవారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9502996096, 9908948888 సంప్రదించాలన్నారు.

శ్రీ శ్రీ లో వెల్లివెరిసిన సంక్రాంతి శోభ



కోస్తా ఎన్ కౌంటర్ ఏలూరు ప్రతినిధి : స్థానిక శ్రీ శ్రీ విద్యా సంస్థల ఆవరణలో సంక్రాంతి శోభ నెల కొంది. పండుగ విశిష్టతను, సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించేందుకు శ్రీశ్రీ విద్యాసంస్థల డైరెక్టర్ యమ్.బి.యస్. శర్మ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రంగవల్లులు వేసారు. భోగిమంట వేసి కేరింతలు కొట్టారు. గొబ్బిళ్ళు పెట్టి పూజలు చేసారు. పొంగలి వండి అందరికీ పంచిపెట్టారు. బసవన్న ఆ ప్రాంగణంలో నాట్యం చేసింది. అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించి ఆనందోత్సాహల్లో విద్యార్థినీ విద్యార్థులు తేలి ఆడారు. ఇక సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినీ విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుపుతూ కోలాటాలు, కోడిపుంజులాట, సాంప్రదాయ నృత్యాలు చేసారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ విద్యాసంస్థల అధినేత యమ్.బి.యస్. శర్మ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే ప్రకృతిని గౌరవించడమే కాక, రైతులు సంతోషంగా వుండేలా వారికి ఆహ్వానం పలకడం మన సంస్కృతిలో భాగం. ఈ పండుగలో మానవ సంబంధాలు, ఆత్మీయత పరస్పరం పంచుకునే పండుగ అని తెలిపారు. సంక్రాంతి పర్వదినాలు భవిష్యత్తు తరాలు కూడా గుర్తుండేలా నేటి విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించిన శ్రీశ్రీ విద్యాసంస్థల డైరెక్టర్ యమ్.బి.యస్. శర్మను తల్లిదండ్రులు అభినందించారు. ఇన్‌ఛార్జులు బి. పద్మావతి, వి. త్రివేణి, పబ్లిక్‌స్కూల్ ఇన్‌ఛార్జ్ యమ్. రాధిక, సూపర్ వైజర్‌లు వి.వి.యన్.యస్. శైలేంద్ర, సి.హెచ్.రాజు, ప్రోగ్రామ్ కన్వీనర్ యమ్.డి.ఇమ్రాన్ తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశ్రం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

- ఆశ్రం ఆసుపత్రి సీఈవో డాక్టర్ కె హనుమంతరావు వెల్లడి



కోస్తాఎన్‌కౌంటర్ ఏలూరు ప్రతినిధి అరిగిపోయిన మోకాలు స్థానంలో బంగారంతో చేసిన నీ జాయింట్ అమర్చి ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆశ్రం ఆర్తో ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డిని ఆస్పత్రి సీఈవో డాక్టర్ కె హనుమంతరావుతో పాటు పలువురు ప్రశంసించారు. ఆశ్రం ఆసుపత్రిలో జరిగిన ఈ శస్త్ర చికిత్స వివరాలను ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) డాక్టర్ కె. హనుమంతరావు ఎన్‌కౌంటర్ ప్రతినిధి"కి తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆశ్రం ఆసుపత్రి లో కీళ్ళు, ఎముకలు విభాగంలో సేవలందిస్తున్న డాక్టర్ మల్లికార్జున రెడ్డి ఎంతో క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను తమ బృందంతో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. వి. నాగమణి 67 సంవత్సరాల వయస్సు కలిగిన వృద్ధురాలు మోకాళ్ళు అరిగిపోవడంతో నడవలేని స్థితిలో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రాగా ఈనెల 7వ తేదీన డాక్టర్ మల్లికార్జున రెడ్డి బంగారంతో తయారు చేయించిన నీ జాయింట్ అమర్చి శస్త్ర చికిత్స పూర్తి చేశారని ఆశ్రం సీఈవో వివరించారు. ఈ విషయమై డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తాను గత పది సంవత్సరాలుగా ఇదే ఆసుపత్రిలో కీళ్ళు, ఎముకలు విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నానని తెలిపారు. ఎంతోమంది పేద రోగులకు సేవలు అందిస్తున్నానని ఆయన అన్నారు. ఇప్పటివరకు తాను 350 జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్లు చేశానని నూరు శాతం సక్సెస్ అయ్యాయని చెప్పారు. బంగారంతో నీ జాయింట్ తయారు చేయించి పేషెంట్లు అమర్చడంలో కోస్తా జిల్లాల్లో ఇదే మొట్టమొదటిసారి అని డాక్టర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ ఆపరేషన్ కూడా ఎంతో సక్సెస్ అయిందని ఆయన చెప్పారు. బంగారంతో తయారు చేయడం వల్ల అరుగుదల తక్కువగా ఉంటుందని డాక్టర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఆశ్రం హాస్పిటల్ డైరెక్టర్ రతీదేవి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అంజిరెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె కృష్ణమూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయ మోహన్ తదితరులు శస్త్రచికిత్స లో పాల్గొన్న డాక్టర్ మల్లికార్జున రెడ్డిని వారి వైద్య బృందాన్ని ఎంతో అభినందించి ప్రశంసించారు.


కర్రి వారి ఇంట... సంక్రాంతి సంబరాలు

కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : సంక్రాంతి పండుగ వచ్చిందంటే గ్రామాల్లో సందడే సందడిగా మారుతుంది. కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకట రాజు ఇంటివద్ద మహిళలకు పిల్లలకు ఆటల కోలాహలం మొదలైనట్లే గత11 ఏళ్ల బట్టి ఆ ఇంట్లో రంగ రంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు జరుగుతూ ఉంటాయి. అదే దివంగత టిడిపి నాయకుడు కర్రి సత్యనారాయణ నాటినుండి ఈ సంబరాలు జరిపేవారు. ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు కర్రి సత్యనారాయణ తనయుడు కర్రి వెంకట రాజు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన కరపత్రాలను రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు కర్రి సత్యనారాయణ ఎంతో విలువనిచ్చే వారు అన్నారు. వారి కుమారుడు కూడా అదే బాటలో నడుస్తూ పదిమందికి సేవ చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు మూడు రోజులపాటు నిర్వహించే సంబరాలకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మట్ల ప్రకాష్ గౌడ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సందడిగా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు

-త్రీటౌన్‌లో రాజశేఖర్, సుబ్బారావు గెలుపు

-సిఐ శేఖరబాబు పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ



కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం (క్రైం) : పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజ మండ్రి అర్బన్ జిల్లా ఎన్నికలు కోలాహలంగా సాగుతున్నాయి. అసోసియేషన్‌కు సంబంధించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, యూనిట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. స్థానిక త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో సిఐ శేఖరబాబు ఆధ్వర్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. రెండు స్థానాలకు గాను 64 మంది ఓటర్లు కలిగిన త్రీటౌన్‌లో హెచ్‌సిలు చిన్నారావు, అప్పారావు, పిసిలు కెవిఎస్ కుమార్, సుబ్బారావు, లింగరాజు, రాజశేఖర్ పోటీ చేసారు. వీరిలో పిసిలు సుబ్బారావు, రాజశేఖర్‌లు గెలుపొందారు. ఎస్ఐ భానుప్రసాద్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.

మొదటిపేజీ తరువాయి

పందెం కోడి.. పౌరుషం

ఎలా ఉన్నప్పటికీ సాంప్రదాయపు మాటున కోడిపందాలు ఏటా భారీగా జరుగుతూనే ఉంటాయి. ముఖ్యంగా భీమవరం, శృంగవృక్షం, ఐ.భీమవరం, వెంప, మహాదేవపట్నం పలుచోట్ల భారీగా నిర్వహిస్తారు. ఎందరికో వినోదాన్ని డబ్బును అందిస్తున్న కోడిపందాలు మరెందరికో జీవనోపాధికి మార్గంగా కూడా మారింది. కోడి పందాలపై ఆధారపడి గోదావరి జిల్లాలలో వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఉభయ గోదావరి జిల్లాలలో సంక్రాంతి పండగ నాలుగు రోజులు సాంప్రదాయపు మాటున కోడిపందాలు భారీ ఎత్తున జరుగుతుంటాయి. కోడి పందాల్లో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో సినీ రాజకీయ ప్రముఖులు తరలివస్తారు. గత ఏడాది 200 కోట్ల రూపాయల మేర జిల్లాలో డబ్బు చేతులు మారిందని ఒక అంచనా. ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే కోడి పందాల్లో పోటీపడే కోడి పుంజులకు మంచి డిమాండ్ ఉంటుంది. బలమైన పుంజులకు పోరాట పటిమ కనబరచే వాటి పై పందెపురాయుళ్లు ఆసక్తి కనబరుస్తారు. కొందరు బడాబాబులు కోడిపందాల లో తమ పుంజు గెలవడం పరువు ప్రతిష్టల వ్యవహారంగా భావిస్తారు. అందుకే లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టేందుకు సైతం వెనకాడరు. ప్రత్యేకంగా శిక్షకులను ఏర్పాటుచేసి మరి కోడి పుంజులను పెంచుతున్నారు.

పందాల జాతర

సంక్రాంతి కోడి పందేలకు పెట్టింది పేరు గోదావరి జిల్లాలు. అందు లోను భీమవరంలో జరిగే కోడి పందాలంటే రాష్ట్రంలోని వివిధ జిల్లాలు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారితో పాటు విదేశాల నుంచి ఎన్‌ఆర్‌ఐలు ప్రత్యేక ఆహ్వానితులుగా రావడం జరుగుతోంది. పందెం రాయుడితో పాటు సమాన హక్కు తమకూ ఉందని యువతుల కూడా ఈ కోడి పందాల్లో స్వయంగ పాల్గొనటం జరుగుతోంది. ఇది ఇప్పుడు ఆనవాయితీగా వస్తోంది. సంక్రాంతి కోడి పందాలంటే భీమవరం వంటి ప్రాంతంలో మూడు రోజుల పాటు ఇళ్ళకు తాళాలు వేసుకుని బంధువుల ఇళ్ళకు వెళ్ళి ఆక్కడ జరుగుతోన్న కోడి పందాల్లో భాగస్వాములవ్వడం సర్వసాధారణం. ఆ విధంగ జరగపోతే ఆ ఇంటికి వెళ్ళిన వారు అల్లుడే కాదని.. అస్సలు బంధువులే కాదని చెప్పుకుంటుంటారు. అందుకే ఏడా ది కోసారి వచ్చే సంక్రాంతి కోడి పందాలకు బంధువులు, కొత్త అల్లుళ్లు వచ్చి దండిగా డబ్బు సంచులతో మూడు రోజుల పాటు పండుగలో భాగంగ కోడి పందాలను ఆస్వాదిస్తారు. ఇది ఇక్కడి ఆచారం. కొన్నేళ్ళ క్రితం సరదాగ జరిపుకునే ఈ సంక్రాంతి కోడి పందాలు కాస్త ఇప్పుడు పరువు ప్రతిష్ఠలకు చిహ్నంగా మారిపోయాయి. ఈ ఏడాది ఆరు నూరైన రాజు బరి గీస్తారు..పందెం వేస్తారని గ్రామాల్లో చెప్పుకుంటారు. ఆ విధంగ పండుగ జాతర కాస్త 'పందాల జాతర'గా మారి సుమారు రూ.200 నుంచి రూ.300 కోట్లు వరుకు చేతులు మారుతుంటాయని ప్రచారం.ఒరేయ్ అప్పలరాజు ఈ ఏడాది కోడి పందాల్లో డబ్బు సంచి పుంజు పందెం కాసానని చెప్పుకోవడం పరువుగా భావిస్తారు

విజేత.. పందెం కోడే

సంక్రాంతి కోడి పందాల విషయంలో ఎప్పుడు గోదావరి జిల్లాల్లోని పోలీసులకు–పందాలరాయుళ్ళకు వివాదాలే. ఆడతాం..కాదు కాదు ఆడి తీరుతామని పందాల రాయుళ్ళు శపథం చేస్తారు. ఆడనీయమని పోలీ సులు ఆర్డేరేస్తారు. పండుగలోపు కనపడిన పుంజును, వాటికి కట్టే కత్తు లను వాటి యజమానులను అరెస్టు చేయడం జరుగుతోంది. పోలీసు స్టేషన్లు పందెం పుంజులతో కొక్కొరొకో అంటూ సందడి చేస్తుంటాయి. పశ్చిమ గోదావరి జిల్లాలోని డెల్టాలోని పోలీస్ స్టేషన్లకు ఏటా ఈ సందడి తప్పదు. కోడి గోల మధ్య పోలీసు అధికారులు విధులను నిర్వర్తిస్తారు. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వంకు ఒక ముఖ్య నాయకుడు గంట కట్టి ఆయన ఆద్వర్యంలో ఈ పందాలకు అను మతులు తెచ్చుకుంటుంటారు. ఇక సంక్రాంతి కోడి పందాల విష యంలో అన్నీ మామూలే. అయితే గత ఏడాది భీమవరం మండలంలోని వెంపగ్రామానికి చెందిన పెద్దాయన కోడి పందాల వల్ల యువత పెడ దోవ పడుతున్నారని వ్యాజ్యం వేశారు. దీంతో న్యాయస్థానం ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు నోటీసులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం కోడి పందాలను చాలా సీరియస్‌గా తీసు కుంది. ఈ నేపథ్యంలోనే గ్రామాల్లో అవగాహనా సదస్సులు తదితర కార్యక్రమాలను నిర్వహించింది. కవరేజ్ చేసే విలేఖర్ల పైనా ఆంక్షలు విధించారు. సంక్రాంతి కోడి పందెంను నిలువరింపచేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా..గెలిచినా..ఓడినా కోడి పందెమే అంతిమ విజ యం సాధిస్తోందని తేలిపోయింది. దీంతో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కోర్టుల్లో ఎన్ని వాజ్యాలు వేసినా.. అంతిమంగ పందెం పుంజు మీసం మెలేసి బరిలోకి దిగి పౌరుషం ప్రదర్శించక మానదు.

కోడిపుంజులతో జీవనోపాధి

పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు మూడు వేల కుటుంబాలు వారు కోడి పుంజులను పందాలకు సిద్ధం చేస్తూ జీవిస్తున్నారు. విజయనగరం, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల నుండి ఇక్కడకు వలస వచ్చి వివిధ ప్రాంతాలలో కోడి పుంజులను పందాలకు సిద్ధం చేస్తూ జీవి స్తున్నారు. కోడిపుంజులను ఉదయాన్నే వాకింగ్ చేయించడం, పౌష్టి కాహారం అందించడం వాటిలో పోరాట పటిమ పెరిగే విధంగా వివిధ పద్ధతుల్లో శిక్షణ ఇవ్వటం వీరి విధి. ప్రతి నెల 8వేల నుండి 12 వేల వరకు తమకు జీతం ఇస్తుంటారని, కోడిపుంజుల శిక్షణ పైనే ఆధారపడి తమ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని పలువురు చెబుతున్నారు. కోడి పందేలకు కోడిపుంజులు సిద్ధం చేయటం తప్ప తమకు మరో పని చేతకాదని, దీనిపైనే ఆధారపడి ఎన్నో ఏళ్ల నుండి తాము జీవనం సాగిస్తున్నామని పలువురు శిక్షకులు చెబుతున్నారు.

మరోవైపు కోడిపుంజుల వ్యాపారం కూడా గోదావరి జిల్లాలో జోరుగా సాగుతోంది. చిన్న కోడి పిల్లలను 18 నుండి 20 నెలలు వచ్చే వరకూ పెంచి వాటిని అమ్మడం ద్వారా కూడా వందలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఒక్కొక్క పుంజును 18 నెలలపాటు పెంచి కోడి పందాలకు సిద్ధం చేసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పందెపు రాయుళ్లకు కోడిపుంజు అమ్మటం చేస్తుంటారు. కోడిపుంజు పోరాట పటిమను బట్టి వాటి ధర ఉంటుంది. కోడి పందాలలో బాగా పోరాడే పుంజు ను 10 వేల నుండి లక్ష రూపాయల వరకు డిమాండ్ ను బట్టి విక్రయిస్తుంటారు. హైదరాబాద్ గుంటూరు నెల్లూరు తదితర ప్రాంతాల నుండి పందెపురాయుళ్లు వచ్చి తమ వద్ద కోడిపుంజులను కొనుగోలు చేస్తుంటారని సంవత్సరమంతా కోడి పందాల కోసం పెంచి సంక్రాంతి సమయంలో అమ్మకం చేస్తామని, దీనిపైనే ఆధారపడి గోదావరి జిల్లాలో వందలాది కుటుంబాలు ఉన్నాయని అమ్మకం దారులు చెబుతున్నారు. ఈ ఏడాది కూడా కోడిపుంజుల అమ్మకాలు బాగున్నాయని వారు చెపు తున్నారు కోడిపుంజుల అమ్మకందారుడు.

మోడీ మార్క్.. ఒబిసి షాక్

వాటితో నరేంద్రమోడీని ఇరకాటంలోకి పెడుతూ పార్లమెంటులోపల, బయటా నానా హడావుడీ చేస్తున్నాయి. వీటన్నింటికీ మోడీ సమాధానం ఇస్తున్నా కానీ అవేమీ అంతగా ఫలించడంలేదు. మరోపక్క నోట్ల రద్దు, జిఎస్‌టి వంటి వాటితో ప్రజలు కూడా ఇబ్బందులు పడుతుండటంతో ప్రతిపక్షాలు చేస్తున్న వాఖ్యలకు బలంచేకూరుతోంది. దీంతో మోడీను టార్గెట్ చేస్తూ ప్రతిపక్షాలు విస్తృత ప్రచారం చేయడం ద్వారా ఇటీవల బిజెపిపై నెగెటివ్‌ను నిత్యం జనాల్లోకి తీసుకుపోయి వీటిపై చర్చజరిగేలా చేస్తున్నాయి. దీంతో ఆపార్టీపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈనేపథ్యంలో ప్రజల్లో జరుగుతున్న చర్చను, ప్రతిపక్షాలను కట్టడిచేసేందుకు ఎక్కడో పాతబడిన ఒబిసి బిల్లును దుమ్ముదులుపి బయటకు తీసారు. తియ్యడమే ఆలస్యం..వెంటనే కేబినెట్ తీర్మానం పెట్టి పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఒబిసి రిజర్వేషన్ బిల్లు కోసం 124 రాజ్యాంగసవరణలను మంగళవారం లోక్‌సభ ఆమోదించగా, బుధవారం రాజ్యసభ ఆమోదించడంతో 10శాతం రిజర్వేషన్‌తో ఒబిసి బిల్లుకు చట్టసభల్లో ఆమోద ప్రక్రియ ముగిసింది.ఇక మిగిలింది చట్టంగా మారి అమలులోకి రావడమే. ఇదే ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చకు దారిదీసింది. ఒక్క దెబ్బతో దేశ ప్రజానీకాన్ని తనవైపుకు తిరిగి చూసేలా చేసింది మోడీ నిర్ణయం. ఇప్పటి వరకూ నరేంద్ర మోడీపై అనేక రకాలైన విమర్శలు ఎక్కుపెడుతున్న ప్రతిపక్షాలను నోరెత్తనీయకుండా చేసింది. జాతీయ పార్టీలతోపాటు ప్రాంతీయ పార్టీలు కూడా ఎన్నికలు వచ్చేసరికి ఏదో ఒక అంశంపుచ్చుకొని రిజర్వేషన్లు కల్పిస్తామంటూ హామీలు గుప్పించి ఎదుటిపార్టీలను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం మొదలుపెట్టాయి.

అడకత్తెరలో.. ఒబిసి


దేశంలో రాజ్యాంగ రచన దగ్గర నుంచీ ఇప్పటి వరకూ ఒక అంశం ఎప్పుడూ చర్చలో ఎక్కువగా ఉంటుంది. అదే రిజర్వేషన్లు. సమాజంలో అణగారిన వర్గాలుగా గుర్తింపుబడుతున్న వారిని సామాజికంగా వారి ఎదుగుదలకు చేయూత నివ్వడంకోసం అప్పటి రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్ల అమలుకు ప్రతిపాదించారు. దాంతో ఆయన ప్రతిపాదనను పార్లమెంటు ఆమోదించడంతో అప్పటి నుంచీ ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలకు రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. అదే ఇప్పటి వరకూ కొనసాగుతోంది. అయితే ఎప్పటి నుంచో అగ్రవర్ణాలలో పేదలు కూడా చాల ఇబ్బందులనే ఎందుర్కొంటున్నారు. ఎక్కువ మార్కులు వచ్చినా రిజర్వేషన్‌లేకపోవడంతో వారి కష్టాని తగ్గ ఫలితం లేకపోవడంతో వారు నిర్వేదంలో ఉండిపోతున్నారు. చదువలకు గానీ, ఉద్యోగానికి గానీ తమకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందకపోవడంతో వారు విద్య, ఉద్యోగాలలో అగ్రవర్ణ పేదలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ వస్తున్నారు. దివంగతనేత, మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు హయాంలో ఈవిధమైన ఆలోచనతో ఫైలును ముందుకు నడిపించారు. కానీ అది కొంత వరకూ చేరుకొని అక్కడితో ఆగిపోయింది. అయితే అగ్రవర్ణ రిజర్వేషన్ అనేది సాధించుకోవాలని అప్పటి నుంచే ఒబిసి రిజర్వేషన్లకొరకు పోరాడుతూనే ఉంటున్నారు. కానీ అది పెద్దగా వెలుగులోకిగానీ ప్రచారంలోకి గానీ వచ్చిన పరిస్థితులు కనబడలేదు. ఒబిసి రిజర్వేషన్లపై ఒక ఉధృతమైన ఉద్యమం కూడా జరిగిన పరిస్థితిలేదు. కానీ ఒబిసి కోటా వస్తే బావుంటుందన్న ఆలోచన సగటు అగ్రవర్ణాల మనసులో ఉంది. అయితే దానిని ఆచరణలోకి తీసుకురావాలంటే అన్ని పార్టీల ఆమోదంతోపాటు పార్లమెంటులో 1/3 వంతు మెజార్టీతో బిల్లు ఆమోదం పొందాల్సిన పరిస్థితి.

మోదీ చాణక్యానికి చిత్తు

వివిధ రాజకీయ కారణాలరీత్యా అదిసాధ్యంకాకపోవచ్చేనేది ఇప్పటి వరకూ ఉన్న ఆలోచన. అందుచేతనే వివిధ అగ్రవర్ణ కులాలకు చెందిన ప్రతినిధులు ఎవరికి వారే తమ కులాలను బిసిలలోగానీ, ఎస్‌సిలలోగానీ చేర్చేలా చూడాలని వివిధ రాజకీయపార్టీలను కోరుతూ వస్తున్నారు. ఆనేపథ్యంలోనే ఆయా రాజకీయపార్టీలు ఎన్నికల సమయాలలో వీరికి రిజర్వేషన్లు కల్పించే బాధ్యతను కూడా తీసుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. అలాగే కొన్ని రిజర్వేషన్లు కలిగిన కులాలను కూడా మార్పులు చేర్పులు చేస్తామని కూడా హామీలిస్తూ వారి వద్ద నుంచి ఓట్లు దండుకుంటున్నారు. తీరా అధికారంలో వచ్చిన తరువాత ఆయాపార్టీలు ఇచ్చినమాట మర్చిపోవడంతో సంబంధింత హామీలు పొందిన కులాల వారు రోడ్డుమీదకు వచ్చి పెద్దఎత్తును రిజర్వేషన్ల అమలు కోసం ఉద్యమాలు కూడా చేస్తున్నారు. ప్రతీ రాష్ట్రంలో కులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి. మరో పక్క కులాల రిజర్వేన్లు 50శాతం మించరాదంటూ సుప్రీంకోర్టు తెగేసి చెప్పటంతో వీరి వత్తిళ్లు పెరిగిపోతున్నాయి. అందుకోసం వీటన్నింటినీ చెక్ పెట్టే ఉద్దేశ్యంతోనే ఒబిసి రిజర్వేషన్ బిల్లును తెరమీదరకు తీసుకువచ్చారు. ఈవిధంగా చేయడం వల్ల అటు అగ్రవర్ణాలలో పేదలకు రిజర్వేషన్లు వర్తింపజేయడమే కాకుండా రిజర్వేషన్లు 60 శాతానికి చేరుకుంటున్న దశలో ఇక ఎవ్వరూ రిజర్వేషన్ల జోలికి రారన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం వేస్తున్న ఎత్తుగడగా రాజకీయపండితులు అభివర్ణిస్తున్నారు. దీనికి తోడు వచ్చే ఎన్నికలలో రిజర్వేషన్లపై తాము సాధించే ఘనతగా చెప్పుకునేందుకు ఉపయోగపడుతుందన్నది బిజెపి నాయకుల వాదన. ఇలా ప్రతిపక్షాలను సైతం ఉక్కిబిక్కిరిచేయడంతోపాటు, రిజర్వేషన్ల కోసం పెద్దఎత్తున ఉద్యమించే అగ్రవర్ణాల వారికి కూడా చెక్ పెట్టినట్లయ్యిందని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకనే పార్లమెంటులో ఒబిసి బిల్లు ఇంత పెద్దఎత్తున ఆమోదం పొందడం చూస్తుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చాణక్యం ఇట్టే అర్థమవుతుందంటున్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే కేసులు తప్పవు

- లక్కవరం ఎస్సై పరిమి రమేష్





కోస్తా ఎన్ కౌంటర్ జంగారెడ్డిగూడెం రూరల్ : లక్కవరం పోలీస్టేషన్ పరిధిలో ఎక్కడైనా కోడి పందాలు నిర్వహిస్తే నిర్వాహకులతోపాటు స్థల యజమానులు పై కూడా కేసులు నమోదు చేస్తామని లక్కవరం ఎస్ఐ పి రమేష్ హెచ్చరించారు బుధవారం రాత్రి లక్కవరం పోలీస్ స్టేషన్లో ప్రజలందరికీ అవగాహన సదస్సు కల్పించారు ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు కోడి పందేలపై నిషేధం ఉందన్నారు కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా ఎవరైనా సరే సంప్రదాయాల ముసుగులో కోడిపందాలు గుండాట మూడు ముక్కలాట మొదలగు అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కోడిపందాలు నిర్వహించడానికి స్థలాలు ఎవరైనా ఇస్తే సంబంధిత యజమానుల తో పాటు నిర్వాహకులను కూడా అరెస్టు చేస్తాం అన్నారు అలాగే టెంట్ హౌస్ సామాగ్రి విద్యుత్ సరఫరా చేసే వారిపై కూడా నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు కోళ్లకు కత్తులు కట్టే వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు గ్రామాల్లో కోడి పందాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు సంక్రాంతి పండుగ పేరిట ప్రజలు జూదం ఆడి డబ్బులు పోగొట్టుకోవద్దని మద్యం సేవించి ప్రమాదాలకు గురి కావద్దని అలాగే పండుగను ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో నిర్వహించుకోవాలని ఆయన చెప్పారు ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పండుగ పూట జైలుకు వెళ్లాల్సిందేనని హెచ్చరించారు ఈ అవగాహన సదస్సులో గ్రామంలోని ఆడవారికి కోడి పందాలు పేకాట గుండాట ఆడితే ఎటువంటి ఇబ్బందులకు గురవుతారు అని వారికి వివరించారు గ్రామాల్లో మరియు జూదము లాడే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశామని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో రైటర్ సోంబాబు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ 2 శ్రీనివాస రావు కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

మొదటిపేజీ తరువాయి

జనసేనకు వారే ప్రధాన బలం : పవన్

మాదిరిగా సీఎంను కాల్చేయండి.. చంపేయండి వంటి మాటలు తాను మాట్లాడనన్నారు. తన విమర్శలు సిద్ధాంతపరమైనవే కానీ వ్యక్తిగతంగా కాదని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత జనసేన సంస్థాగత కమిటీల ఏర్పాటు ఉంటుందని తెలిపారు. జనసేనకు యువత, మహిళలే ప్రధాన బలమని, యువశక్తి రాజకీయ శక్తిగా మారడానికి కొంత సమయం పడుతుందని పవన్ చెప్పారు.

పోలీసులపై హత్యాయత్నం కేసు కొట్టివేత

ఈ దాడిలో టూ టౌన్ సబ్ ఇనస్పెక్టర్ మహీంద్ర, కానిస్టేబుల్ కుదుపూడి గణేష్ తో సహా అనేకమంది గాయపడినట్లు ఆ కేసుల్లో అభియోగాలు మోపారు. 26 మంది ఆటోడ్రైవర్ల మీద బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో సెక్షన్లు 448, 147, 148, 332, 307, 506, ఆర్/డబ్ల్యూ149 ఐపిసి ,సెక్షన్ 3ప్రివెన్షన్ ఆఫ్ డేమేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ కింద కేసు నమోదు చేసారు.ముద్దాయిల తరపున ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు వాదించారు.ఈ కేసులో వాదోపవాదాలు విన్న అనంతరం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎం.రామకృష్ణంరాజు ముద్దాయిల మీద పెట్టిన కేసును కొట్టివేస్తూ తీర్పువెలువరించారు. ఈ కేసులో మొత్తం 12 మంది సాక్షులను విచారించిన అనంతరం నేర నిరూపణ కాకపోవడంతో ముద్దాయిల మీద ఉన్న కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి నేడు తీర్పు చెప్పడం జరిగినది.

కోడిపందాలపై యాక్షన్ టీం

పందాలు నిర్వహించే ప్రాంతాల్లో పూర్తిగా నిఘా ఉంచడం జరిగింది. అదేవిధంగా స్పెషల్ టీం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి తెలిపారు .మండల పరిధిలో ఎస్సై తాసిల్దారు ఇతరాలు జాయింట్ ఇన్స్పెక్షన్ టీంఏర్పాటు చేయడం జరిగిందనిఏటువంటి సమాచారాన్నయినా ఈ నెంబర్ (9494933233) కు వాట్సప్ చేయండి లేదా కంట్రోల్ నెంబర్ డైలాగ్ 100 కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలి.

ఆర్థిక లోటు ఉన్నా.. ఆగని 'సంక్షేమం'

చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరువయ్యేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జన్మభూమి గ్రామ సభల వలన ఆ గ్రామంలో ఏవైన సమస్యలు ఉన్నయెడల పరిష్కరించబడేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఆలమూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభ అనంతరం రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. నర్సిపూడి, జొన్నాడ గ్రామాల్లో ఒక్కొక్కటి 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.సి. కమ్యూనిటీ హాళ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బండారు సత్యానందరవు, ఎఎంసి చైర్మన్ సత్యనారాయణ చౌదరి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.ఎస్.సునీత, మండల ప్రత్యేక అధికారి ఎం.నాగభూషణం, ఎం.పి.పి కొత్తపల్లి ధనలక్ష్మి, జడ్పీటీసీ డి. మమత, తహసీల్దార్ కె.పద్మావతి తదితర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు సేవచేయడమే లక్ష్యం



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు సేవచేయడమే లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా పేర్కొన్నారు. పట్టణంలో వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన రాజాకి పట్టణానికి చెందిన మున్సిపల్ చైర్పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైల సత్యనారాయణ , టీడీపీ నాయకులు రాజాకి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతించారు. అనంతరం 6వ వార్డులో గల కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో రాజమండ్రికి చెందిన గౌతమి నేత్రాలయమునకు చెందిన వైద్యులు 160 మందికి కంటి పరీక్షలు నిర్వహించి శుక్లాలు గుర్తించి 45 మందిలో 18 మందిని శస్త్ర చికిత్స కొరకు పంపించారు. కళ్ళజోళ్ళు అవసరమైన 75 మందికి 10 రోజుల్లో ఉచితంగా అందచేస్తామన్నారు. మరికొందరికి ఐ డ్రాప్స్, మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.వి.సుబ్బరాజు, జువ్విన వీర్రాజు, సుంకర రాంబాబు, బూరెల సత్తిబాబు, సుంకర సుబ్బారావు, ఊర కృష్ణ, రెడ్డి సాంబశివరావు, కస్తూరి అప్పలరాజు, కిశోర్, కొప్పిశెట్టి సూరిబాబు, నీలి సత్యనారాయణ, బుద్ద సూర్యప్రకాష్, బస్వా ప్రసాద్, ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, పర్వత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందెం రాయుళ్ళ అరెస్టు

కోస్తా ఎన్ కౌంటర్, రావులపాలెం : మండలం పరిధిలోని వెదిరేశ్వరం గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న వారిపై బుధవారం సాయంత్రం దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్దనుంచి రు.8,400/- లు రెండు కోళ్ళు స్వాధీనం చేసుకున్న పోలీసులువారిని కోర్టులో హాజరుపర్చనున్నటు స్థానిక ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు

పేకాట రాయుళ్ళపై పోలీసులు దాడి.. నగదు స్వాధీనం

కోస్తా ఎన్ కౌంటర్, రావులపాలెం : మండలం దేవరపల్లి గ్రామంలో పేకాట అడుతూన్న శిబిరంపై ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ వారి సిబ్బంది కలిసి దాడి చేశారు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి రు. 18,300 - లు స్వాధీనం చేసుకుని వీరిని కోర్టులో హాజరు పర్చనున్నటు పోలీసులు తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమమే టిడిపి లక్ష్యం



కోస్తా ఎన్‌కౌంటర్, కపిలేశ్వరపురం : తెదేపా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు అన్నారు. మండలంలోని వెదురుమూడి గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు .ప్రజల నుంచి మన సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు .14వ ఆర్థిక సంఘం నిధులు రూ 3. 50 లక్షలు సీఎస్ఆర్ నిధులు, రూ 3 లక్షలు వెచ్చించి నిర్మించనున్న సుజలాం ఆర్ఓ ప్లాంట్ కు ఎమ్మెల్యే జోగేశ్వరరావు శంకుస్థాపన చేసారు. కార్యక్రమంలో ఎంపీపీ కాదా వెంకట రాంబాబు ,ఎం పి టి సి సభ్యురాలు చుంద్రు సత్యవతి, తెదేపా సీనియర్ నాయకులు చుంద్రు సత్తిరాజు, మండల ప్రత్యేక అధికారి టి వి వి సత్యనారాయణ ,ఏవో పి సురేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రామకృష్ణారెడ్డి , కార్యదర్శి వి డి వి లక్ష్మి ,జన్మభూమి కమిటీ సభ్యులతోపాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు

కోస్తా ఎన్‌కౌంటర్, రాయవరం : అనపర్తి గ్రామములోని స్థానిక టిటిడి కళ్యాణమండపంలో శ్రీ శారధ సంగీత కళాసమితి ఆద్వర్యంలో గత ఎనిమిది రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ త్యాగరాజ ఆరాధనోత్స కార్యక్రమములు ఘనంగా ముగిసాయి. చివరి రోజు అయిన బుధవారం అనంతపురమునకు చెందిన ప్రముఖ కళాకారుడు డాక్టర్ పట్నం శివప్రసాద్ వారి శిష్యబృందంచే 15 మంది కళాకారులతో దశావతారాలు, శ్రీ కృష్ణ జనన శబ్ధం, బ్రహ్మాంజలి తదితర ప్రదర్శనలు మరియు కూచిపూడి నృత్య రూపాకాలు ప్రజలను మైమచే విధంగా ఆకట్టుకున్నాయి. తెలుగు సంస్కృతిని కాపాడుతూ ప్రజలకు సంగీతం, కళలు యొక్క విలువలను తెలియజేస్తు శ్రీ శారధ సంగీత కళాసమితి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యీ కార్యక్రమములు చాలా ఆనందదాయకమని కళాప్రియులు, ప్రజలు, ప్రముఖులు కళాసమితి వారిని అభినందించారు. యీ సందర్భముగా నృత్యకళాకారులను అమ్మిరెడ్డి ఆయిల్స్ అధినేత సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, వైఎస్సార్ సిపీ నాయకుడు సత్తి రామకృష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు. యీ సందర్భముగా శ్రీ శారధ సంగీత కళాసమితి సభ్యులు మాట్లాడుతూ యీ కార్యక్రమం సహరించిన అందరికి కృతజ్ఞాతలు తెలియజేశారు. యీ కార్యక్రమ సమితి ప్రతినిధులు తమలంపుడి చిన ఆదిరెడ్డి , నల్లమిల్లి మురలిమెహన బాలకృష్ణారెడ్డి మునిశ్వరరెడ్డి ,కొవ్వూరి రఘునాథరెడ్డి, సత్యనారాయణరెడ్డి అనపర్తికి చెందిన యితర కమిటి సభ్యులు సంగీత ప్రియులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నల్లమిల్లికి సన్మానం

కోస్తాఎన్‌కౌంటర్, బిక్కవోలు : కాంద్రేగుల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీరాములు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు సర్వేశ్వరరావు, ఎంపీటీసీ వెంకటరావు, వి.జి. ఎస్. చైర్మన్ కృష్ణ సన్మానించారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం మెంబర్ దేవానందరెడ్డి, జెడ్పీటీసీ వరప్రసాద్, ఎంపీపీ సూర్యకుమారి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ దత్తుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి, పెంద్యాం అప్పన్న, ఎంపిటీసీ సత్యనారయణ, చిన్నఅబ్బాయి, సీనియర్ నాయకులు వసంత రాయుడు, రాంబాబు, భద్రం, జన్మభూమి కమిటీ సభ్యులు నరేష్, మండల, గ్రామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కోడి పందాలపై ఉక్కుపాదం

-జంగారెడ్డిగూడెం ఎస్ఐ దుర్గారావు



కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం టౌన్ : మండలంలోని ఎక్కడైనా కోడి పందాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జంగారెడ్డి గూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అల్లు దుర్గారావు హెచ్చరించారు శ్రీనివాసపురంలో ఫ్లెక్సీ ల తోటి అవగాహన సదస్సు కల్పించారు ప్రతి గ్రామంలో ఫ్లెక్సీలు హెచ్చరిక బోర్డులు నిర్మించారు కోడిపందాలకు సంబంధించి కోడి కత్తులు తయారు చేసే వారిపై మరియు కోడి కత్తులు కట్టేవారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని చట్టానికి వ్యతిరేకమైన పనులు ఎవరైనా చేస్తే వారిని జైలుకు పంపిస్తామని అలాగే కోడిపందాలకు సంబంధించి టెంట్ హౌస్ లైటింగ్ జనరేటర్ ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు పండగ రోజుల్లో ఆనందంగా కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకోవాలని డబ్బులు పోగొట్టుకొని బాధపడటం కంటే మన కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు అలా కాకుండా కోడి పందాలకు స్థలాలు ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని మండలంలో ఎక్కడైనా కోడి పందాలు నిర్వహిస్తే నేరుగా ఎస్సై గారు గని పోలీస్ స్టేషన్ కానీ ఫోన్ చేసి తెలియపరచ వలసిందిగా తెలిపారు వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని కూడా ఎస్సై దుర్గా రావు అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు



కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకర్ల సమావేశంలో సి ఐ పి చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఎక్కడైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇప్పటికే 33 మందిని బైండోవర్ చేసుకుందామని భీమవరం పరిసర ప్రాంతాల్లో ఐదు కొడో పందేలు బర్లు గుర్తించామని అందులో 3 బార్లు మూసివేయబడ్డాయి అని ఇంకో రెండు భరుల్లో కోడి పందాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచారం రావడంతో వారికి నోటీసు ఇచ్చిము అన్నారు ఎవరైనా అసంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా భీమవరం రూరల్ మండలం లక్ష్మీ పురం లో స్థానిక ఎమ్మార్వో సిహెచ్ ప్రసాద్ రూరల్ ఎస్సై రామచంద్ర రావు మాట్లాడుతూ ఎక్కడైనా కోడి పందాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని తొమ్మిదో తారీఖు నుండి 17 వ తారీఖు దాకా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్పి రవి ప్రకాష్ . నర్సాపురం డిఎస్పి ప్రభాకర్ బాబు ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ప్రజలంతా గమనించాలని తమ తమ పిల్లల్ని కోడి పందాలు ప్రోత్సహించవద్దని మనమంతా సాంప్రదాయమైన సంక్రాంతి పండుగ నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు.






అనపర్తిలోని టి.ఎ.ఆర్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

బూత్ కమిటీల నియామకంపై చర్చ

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు : నులుకుర్తి



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం కాకినాడ కాంగ్రెస్ కార్యాలయం లో గురువారం అతి నాయకులు నిర్వహించారు. సందర్భంగా పార్టీ నాయకులు జరిపిన సమీక్ష సమావేశంలో బుత్ కమిటీ ల నియామక ప్రక్రియ, శక్తి యాప్ కు సంబంధించిన విషయాలు గూర్చి వివరించారు. అనంతరం రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం కాకినాడ రూరల్ మండలంలోని నేమాం గ్రామం లో గల శివాలయం లో పూజలు అనంతరం గ్రామంలో గల కాంగ్రెస్ పార్టీకార్యకర్తలును పలువురు నాయకులను కలసి కాంగ్రెస్ పార్టీ కి మద్దతు పలకాలని, రాహుల్ గాంధీ ని ప్రధాని మంత్రి చేసే వరకు పని చెయ్యాలి అని అన్నారు. తక్షణమే శక్తి యాప్ లో జాయిన్ చెయ్యాలని నిర్ణయంచటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు మరియు కాకినాడ రూరల్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు పెద్దాడ సుబ్బారాయుడు (పెదబాబు) ,ఆకుల వెంకటరమణ, కోలా ప్రసాద్ వర్మ, చక్క నూకరాజు,వెలుగుబంటి సూరిబాబు, పబినీడి కృష్ణ ,వింజరపు సుబ్బారాయుడు, గుత్తుల సత్తిబాబు, కుంచే సాంబమూర్తి, వెంకటేశ్వర రావు ,కట్ట వీరన్న ,దమ్ము నూకరాజు, పిల్లి సతీష్, టి.రమణమూరి జంపా రాంబాబు, పి.సి.సి సంయుక్త కార్యదర్శి,శక్తి పార్టీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ దాట్ల గాంధీ రాజు , యేసు రత్నం పలివెల రఘు, భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల కంపెనీ నిర్మాణం అడ్డుకోవాలి

-జన్మభూమిలో అధికారులకు వినతి



కోస్తా ఎన్ కౌంటర్, అంబాజీపేట : అంబాజీపేట మండలం వాకల గరువు గ్రామంలో రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణం అడ్డుకోవాలని జన్మభూమి మావూరు గ్రామసభలో ప్రజలు అధికారులకు వినతిపత్రం అందజేశారు. రొయ్యల కంపెనీ వల్ల కౌశికలో నీరుతో పాటు గ్రామంలోని తాగునీరు కూడా కలుషితమవుతుందని ప్రజలు అధికారులకు తెలిపారు .వెంటనే అధికారులు చర్యలు తీసుకుని కంపెనీ నిర్మాణం అడ్డుకోవాలన్నారు .దీంతో ఎంపీడీవో తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఉన్నతాధికారులకు తెలియజేస్తానన్నారు. జన్మభూమి మావూరు గురువారం తొండవరం వాకలగరువు గ్రామంలో నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు భోగిమంట వేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. తొండవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థినులు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అధికారులను ఆకట్టుకున్నాయి. మండలంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం గురువారంతో ముగిసింది. అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నప్పటికీ తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులెవరు పాల్గొనకపోవడంపై అధికారుల్లోనూ నాయకులలోనూ తీవ్ర చర్చనీయాంశమైంది . ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులను ప్రజలు నిలదీసినప్పటికీ ప్రతిపక్ష వైసిపి పార్టీ నాయకులు ఎవరూ ప్రజల పక్షాన నిలబడిన సందర్భం లేకపోవడంపై వైసీపీ నాయకత్వంపై ప్రజలు మండిపడుతున్నారు . గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎంపీడీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి వీర వెంకటసత్యనారాయణ గణపతి వీరరాఘవులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు కాప నాగభూషణం అధికారులు తహాశీల్దార్ బి శ్రీనివాస్ మండల విద్యాశాఖాధికారి మాకే సుభాష్ బాబు గృహ నిర్మాణ శాఖ ఎఇ డి శ్రీనివాస్ పంచాయతీరాజ్ శాఖ జెఇ కె .మల్లేశ్వరరావు ఆర్ డబ్ల్యూఎస్ జెఇ కె. రాజశేఖర్ పశు వైద్యాధికారి కె.రవికుమార్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అగ్రవర్ణ పేదల ముసుగులో ధనికులకు 10 శాతం రిజర్వేషన్

కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ : అగ్రవర్ణపేదల ముసుగులో ధనికులకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత మోది సర్కారుకే దక్కుతుందని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్రంగా దుయ్యబట్టారు. జాతీయస్థాయిలో మోది నేతృత్వంలోని బిజెపికి ఒక్కసారిగా ప్రభ తగ్గటంతో ఆపార్టీ కులాల చిచ్చుకు ఆజ్యం పోస్తోందని, ఆనాడు శ్రీరామచంద్రమూర్తి వారిని అడ్డంపెట్టుకుని రెండు సీట్ల నుండి పాలనను శాసించేస్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా అంతరించిపోతున్న మోదీ నేతృత్వంలోని బిజెపి నేడ మరో కులచిచ్చుకు దేశవ్యాప్తంగా ఆజ్యం పోసే కుట్రసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశం మొత్తం మీద పేదజీవితాలను పేదరికం వెక్కిరిస్తోందని, నేటి పాలకుల స్వార్ధానికి ప్రపంచదేశాలను ఆర్థిక సాయం కోసం అచిస్తూ మన సంపదను విగ్రహాలకు, ఖరీదైన ఆర్భాట ప్రచారాలకు తగలేస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో తీవ్ర ఆవేదన చెందారు. దళితులకు, వెనుకబడినవర్గాలకు, మైనార్టీలకు, కాపులకు అగ్రవర్ణ పేదల ముసుగులో ప్రవేశపెట్టిన 10 శాతం రిజర్వేషన్ ఆ వర్గాలవారిని భవిష్యత్తులో తీవ్ర నష్టపరుస్తుందన్నారు. కేంద్రప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే మొత్తం యావత్ పేద వర్గాలవారందరికి రిజర్వేషన్ కల్పించాలని, ప్రజల మధ్య చిచ్చు రగిలించే కుల రిజర్వేషన్లు కాదని, శ్రీరాములవారినే మోసగించిన బిజెపి సర్కారుకు ప్రజలను, దేశాన్ని మోసగించటం వారికి పెద్ద విషయం కాదని ఆయన విమర్శించారు. మోది సర్కారు 10 శాతం అగ్రవర్ణాలకంటూ తెరమీదకు తెచ్చిన ఈ రాజకీయ కుట్రకు అందరం ఆలీబాబా 40 దొంగలమేనంటూ ఒక వైపు కాంగ్రెస్, మరో వైపు ఎపిలో తెలుగుదేశం మరికొన్ని సిద్దాంతరహిత పార్టీలు వంత పాడటం గమనార్హమన్నారు. నేటి పాలకులకు జాతి ప్రయోజనాలు, భావితరాల ప్రయోజనాలు అక్కర లేకుండా పోయాయని, చట్టాలను, రాజ్యాంగాన్ని, న్యాయస్థానాలను పాలకపక్షాలకు బానిసలుగా చేస్తూ ప్రజలకు ప్రశ్నించే హక్కును కాలరాస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. మోది సర్కారు రాజకీయ కుట్రకోణంలో ప్రకటించిన అగ్రవర్ణ పేదల ముసుగులో రిజర్వేషన్లను తక్షణం రద్దు చేసి పేదలందరికి ఆర్థికపరమైన, మెరుగైన రిజర్వేషన్లను అమలు చేయాని ఆర్‌పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జగ్గంపేట ఎంపీడీవోగా నరేష్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



కోస్తా ఎన్ కౌంటర్, జగ్గంపేట : జగ్గంపేట ఎంపీడీవోగా నరేష్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గత ఆరు నెలల క్రితం జగ్గంపేట ఎంపీడీవోగా 45 రోజుల పాటు పనిచేసి ట్రైనింగ్ కు వెళ్లడం జరిగింది. ఆరు నెలల ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత తిరిగి జగ్గంపేట ఎంపిడిఓగా నియామకపు ఉత్తర్వులు అందుకోవడంతో ఈరోజు జాయిన్ అవ్వడం జరిగింది.

జగన్ మోహన్ రెడ్డి పాద యాత్ర చారిత్రాత్మక ఘట్టం

- ఆకివీడు మండల వైసిపి అధ్యక్షుడు కేశిరెడ్డి మురళీ




కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఏ రకమైన ఇబ్బందులు పడుతున్నారు, వారికి మెరుగైన జీవితం ఎలా వస్తుంది, అంతే కాకుండా రాష్ట్రం అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని తెలుసుకునేందుకు దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి తనయుడు, వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పాద యాత్ర వక చారిత్రాత్మక ఘట్టం అని ఆకివీడు మండల వై సీ పీ అధ్యక్షుడు కేశిరెడ్డీ మురళీ అన్నారు. బుధవారం సాయంకాలం ఆకివీడు వై ఎస్ ఆర్ సెంటర్ వద్దగల స్వర్గీయ వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పాద యాత్ర దిగ్విజయంగా పూర్త చేసిన సందర్భంగా మండల పార్టీ విజోయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కేకు కట్ చేసి,స్వీట్లు పంచుకున్నారు. బణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మురళీ, జిల్లా కార్యదర్శి నంద్యాల లక్ష్మీ సీతారామయ్య, జిల్లా నూర్ బాషా సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్, యువజన విభాగం అధ్యక్షుడు, ఎంపీటీసీ అంబటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి మేకా పార్వతీ లు మాట్లాడుతూ తండ్రి అడుగజాడల్లో తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 'ప్రజా సంకల్ప' యాత్ర పేరుతో సుమారు 341 రోజులుగా సొంత పనులు, కుటుంబాన్ని వదిలి పెట్టి, రాష్ట్ర ప్రజల కొరకు, తండ్రి వలె , పాదయాత్ర చేస్తు ఇడుపులపాయ నుంచి, ఇచ్చా పురం వరకూ 3648, కిలో మీటర్లు పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసి, తండ్రిని మించిన తనయుడుగా, పట్టు వదలని విక్రమార్కుడిలా, కోడి కత్తి లాంటి, ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎదుర్కొని, జనవరి 9 వతేదితో ముగించారన్నరు. ఇదే స్ఫూర్తితో ముఖ్య మంత్రి గా, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నా వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని ప్రజలందరూ ఆశీర్వదించి, ఫ్యాన్ గుర్తు కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో జగ్గరోతు విజయ్,ఎంపీటీసీలు మోర జ్యోతి, పుప్పాల పండు, గుండు గోల్లు ధన రాజు, సావిత్రీ, తోట శివాజీ, ఆరీఫ్, పాగోలు రాజు, జహంగీర్, సిద్దిక్, మాబూ, రంభ శివ, జిక్కి, సాయమ్మ, డీలక్స్ శ్రీను, కారణం, బంగార్రాజు, చెరుకు మిల్లీ వర్మ, రంభ అప్పారావు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- కొవ్వాడలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం




కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే జన్మభూమి మా ఊరు లక్ష్యమని ఎంపీడీవో సుభాషిని పేర్కొన్నారు. గురువారం కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో జన్మభూమి మా ఊరు ఆరో విడత కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రేషన్ కార్డులు, పెన్షన్లు, చంద్రన్న పెళ్లి కానుక,చంద్రన్న బీమా, పసుపు కుంకుమ రైతు రుణాలు తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించుకునేందుకు మంచి వేదిక జన్మభూమి మా ఊరు కార్యక్రమం అని ఆమె తెలిపారు. అనంతరం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. గోవిందరాజులు, విద్యుత్ శాఖ ఏ ఈ ప్రమోద్, వివిధ శాఖల అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు







కోస్తా ఎన్ కౌంటర్, రావులపాలెం : వేదిరేశ్వరం వెళ్లే మార్గములో ఉన్న శ్రీ హర్షవర్ధన్ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో డైరెక్టర్ పి వి సూర్యకుమార్ వారి సతీమణి స్కూల్ సెక్రెటరీ పి వి వి లక్ష్మీసూర్యకుమార్ ఆధ్వర్యంలో బుధవారం నాడు స్కూల్లో సంక్రాంతి సంబరాలును ఉపాధ్యాయులుతోను చిన్నారులతోవారి కుటుంబ సభ్యులు అందరితోను తెలుగు సంప్రదాయం ప్రకారం జరుపుకున్నారు కొత్త బట్టలను అలకరించుకుని హరిదాసు వేషధారణతో హరిదాసు కీర్తనలను అక్కడ అంతా మారుమోగింది భోగి మంటలు వేసి చిన్నారులతో భారీ భోగి పీడకల దండలతో భోగి మంటలులో వేసి అగ్ని దేవుడుకి శిరస్సు వంచి వారంతాసిరి సంపదలతో కళకళలాడుతూ ఉండాలి అని ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో విద్యా ఉద్యోగాలుతో ప్రజలంతా వర్ధిలుతూ అందరు ఆనందంగా సంతోషంగా ఉండాలని ఆ భగవంతుడు నీ కోరుతున భోగి మంటకు నమస్కారాలు చేశారు స్కూల్ చిన్నారుల ఆట పాటలతో సంక్రాంతి గొబ్బెములును ఏర్పాటు చేసుకుని చుట్టూరు తిరుగుతూ పాటలు పాడుతూ ఆనందంగా పాటలును ఆలపించారు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా 24 రకాల పిండివంటలు ఆరుసులు జిలాభిలు బుర్లు గుళాజాములు గోరిమిటీలు చిన్నచెకోడీలు పెద్ద పెద్ద జా0గిరీలు పూత రేకులు మురుగులు లడ్డులు డ్రైపుట్స్ స్విట్సు మైసూర్ కరకజ్జుఉండలు పలు రకాలు పిండివంటలును తయారు చేసి భగవంతుడుకి అలంకరించి స్కూల్ ప్రాణంగంలో ఒక ఎడ్ల బండిని ఏర్పాటు చేసి దానిపై రైతు రూపంలో పివి సూర్యకుమార్ తెలుగు సంప్రదాయంతో అందర్నీ మురిపించారు శ్రీ వేంకటేశ్వరస్వామి అలువేలు మంగతయారు దేవతలు రూపంలో చిన్నారులు ఆకట్టుకున్నారు అరటిచెట్లు బొందలతోను మామిడి ఆకులు తోరణాలు తోను చేరుకుచెట్లతోను స్కూల్ స్థల ప్రాణంగంలో పెద్దపండుగను మైమరిపి0చింది బొమ్మలు కొలువున ఏర్పాట్లు చేసి భోగి పండ్లు రేగి పళ్ళతో చిన్నారులతో గోబ్బెమ్మ పూజలును సూర్యకుమార్ దంపతులు నిర్వహించారు అనంతరం చిన్నారులతో పలు ఆటలును పోటీలను ముగ్గులు పోటీలు నిర్వహించి వారిని ఆశ్వరదించి వారికి ఆర్టిఓ అధికారి సంపత్ కుమార్ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ముందుగానే సంక్రాంతి పండుగను మించిదని తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ అంటే నాలుగు రోజుల పాటు జరుపుకునే పండుగ అని భోగి సంక్రాంతి(పెద్ద పండుగ) కనుమ ముక్కోనిమ నాలుగు రోజుల పాటు జరుపుకుంటాం అన్నారు ఈ రోజు స్కూల్ ఉపాధ్యాయులు చిన్నారులతో యాజమాన్యం తెలుగు సంప్రదాయం ప్రకారం సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించిన పాలూరి సూర్యకుమార్ దంపతులను అభినందించారు వీరు మరిచి పోతున్న తెలుగు పండగను మనందరికి మరొకసారి గుర్తుకు తెచ్చారురని వాపోయారు అనేకమంది మహిళలు చిన్నారులతో స్కూల్లో పండగ వాతావరణం నెలకొంది ఈ యొక్క కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాత్రికేయ మిత్రులు స్కూల్ సిబ్బంది గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు




మూడు పదుల వయసు దాటి నలభయ్యో పడిలోకి అడుగు పెడుతున్నా ఇప్పటికీ అదే రూపలావణ్యం మెయింటెయిన్ చేస్తున్న ఏకైక కథానాయికగా శ్రియ పేరు వెలిగిపోతోంది. ప్రస్తుతం కెరీర్ పరంగా స్పీడ్ లేకపోయినా పర్సనల్ లైఫ్‌ని ప్రశాంతంగా ఆస్వాదిస్తోంది. విదేశీ క్రీడాకారుడు ఆండ్రూ కోశ్చీవ్‌ని శ్రియ గత ఏడాది పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత ఈ

40 బ్యూటీ

అమ్మడు స్టైల్ కంటెంట్ ఇంకా పెంచేసింది. గ్లామర్ ఎలివేషన్ లోనూ ఏమాత్రం తగ్గడం లేదని తాజా ఫోటోషూట్లు చెబుతున్నాయి. ప్రస్తుతం శ్రీయ కొత్త సంవత్సరం సెలబ్రేషన్స్‌ని సుదూరంగా ఒంటరి దీవుల్లోని సాగరంలో సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇక ఈ దీవులు ఎక్కడున్నాయ్...? అంటే ఈజిప్టులో ఈ షికార్లు చేసిందని తెలుస్తోంది. ఎన్టీఆర్ బయోపిక్‌లో మొదటి పార్ట్ కథానాయకుడులో అతిథి పాత్రలో మెరిసిన శ్రియ తదుపరి విక్టరీ వెంకటేష్ సరసన వెంకీ మామ చిత్రంలో కథానాయికగా నటించనుంది. మరోవైపు హిందీలో తడ్కా అనే చిత్రంలో నటిస్తోంది. అరవింద స్వామి - సందీప్ కిషన్ కథానాయకులుగా నటిస్తున్న నరగసూరన్ అనే చిత్రంలోనూ ఆడిపాడుతోంది.





గత ఏడాది తెలుగు బాక్సాఫీస్ ను షేక్ చేసిన విజయ్ దేవరకొండ ప్రస్తుతం డియర్ కామ్రేడ్ చిత్రంలో నటిస్తున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న డియర్ కామ్రేడ్ వేసవి చివర్లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాడు. డియర్ కామ్రేడ్ పూర్తయిన తర్వాత సెన్సిబుల్ డ్కెరెక్టర్ క్రాంతి మాధవ్ దర్శకత్వంలో కేఎస్ రామారావు నిర్మాణంలో విజయ్ దేవరకొండ ఒక చిత్రం చేయబోతున్నాడు. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా జరిగాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కాబోతున్న సినిమాలో హీరోయిన్‌ను తాజాగా ఫిక్స్

రౌడీ సిఎంతో ఎమ్మెల్యే

చేశాడు. విజయ్ దేవరకొండ కున్న క్రేజ్ నేపథ్యంలో ప్రస్తుతం ఆయనతో కలిసి ఏ హీరోయిన్ అయినా నటించేందుకు ఆసక్తి చూపడం ఖాయం. అలాంటి విజయ్ దేవరకొండ కోసం దర్శకుడు క్రాంతి మాధవన్ కేథరిన్ తెర్సాను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న కేథరిన్ కు మంచి అవకాశం ఇప్పటి వరకు దక్కలేదు. దాంతో ఇంకా కూడా సెకండ్ గ్రేడ్ హీరోయిన్ గా ఉంది. అల్లు అర్జున్ తో 'సరైనోడు' చిత్రంలో నటించి అల్లు అర్జున్ తో ఎమ్మెల్యే(మై లక్కీ ఏంజిల్) అనిపించుకున్న ఈ అమ్మడు ఇప్పుడు విజయ్ దేవరకొండకు జోడీగా ఎంపికయ్యింది. కేథరిన్ తెలుగులో రానాతో నటించిన 'నేనే రాజు నేనే మంత్రి' చిత్రం తర్వాత మరే సినిమాను చేయలేదు. తమిళం మరియు హిందీల్లో అడపా దడపా అవకాశాల్కెతే వస్తున్నాయి కాని ఈమెకు స్టార్ గుర్తింపు మాత్రం దక్కడం లేదు. క్రాంతి మాధవ్ ఇచ్చిన ఈ ఆఫర్ తో అయినా ముద్దుగుమ్మ కేథరిన్ తెర్సా తెలుగులో స్టార్ డంను దక్కించుకుంటుందేమో చూడాలి. విజయ్ దేవరకొండతో నటించిన రష్మిక మందన ఏ స్థాయికి చేరిపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజయ్ కి ఉన్న క్రేజ్ తో కేథరిన్ క్రేజ్ కూడా పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పేదల స్థలాలపై.. పచ్చ చొక్కా పంజా..!

తెలుగు తమ్ముళ్ల చేతివాటానికి తిరుగులేకుండా పోతోంది. కాకినాడ రూరల్ మండలం స్వామీ నగర్ 42 వ డివిజన్ లో జరిగిన ఈ సంఘటన చూస్తుంటే నిజమేననిపిస్తోంది. అవినీతి చేసిన వారు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని వార్నింగ్ లు మీద వార్నింగ్‌లు బహిరంగసభల్లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తూనే ఉన్నారు. కాని ఆ వార్నింగ్‌లు సొంత పార్టీ వారికి కాదని స్పష్టమయింది. స్వామి నగర్‌లో ఇళ్ల స్థలాల కుంభకోణం చూస్తుంటే అర్హులైన లబ్దిదారులకు పట్టాలులో 48 గజాలు ఉంటే పొజిషన్లో 35 గజాలు స్థలాలు కేటాయించారు.1100 కాల్ సెంటర్, రియల్ టైమ్ గవర్నెన్స్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు సొంతపార్టీ నేతలనే కట్టడి చేయలేకపోతున్నారన్న విమర్శలు విన్పిస్తున్నాయి.



- తెలుగు తమ్ముళ్ల చేతివాటం ఇంతింత కాదయా
- పట్టా 50 గజాలు పొజిషన్ 38 గజాలు
- లక్షల్లో అవినీతి
- పేద ప్రజలకు న్యాయం చేయాలని.. వైసిపి నాయకుడు దుర్గాప్రసాద్ డిమాండ్

కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : ఇళ్లులేని పేదలకు ఆవాసం కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పేద లకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు నిర్మించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా జన్మభూమి కార్యక్రమంలో ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీని చేపట్టింది. అయితే ఈ మంజూరు విషయంలో స్థానిక ఎమ్మెల్యేలు 50 గజాలకు పట్టాలు మంజూరు చేస్తే,దీనినే జన్మభూమి కమిటీ సభ్యులు కొన్నిచోట్ల 38 గజాలకు కుదించి లబ్ధిదారులకు పట్టాలు పంచు తున్నారు. స్థానికంగా ఉన్న కార్యకర్తలు ఇళ్ల స్థలాల విషయంలో చేతివాటం చూపిస్తారని ప్రజలు ఆరోపిస్తు న్నారు. స్థలాన్ని బట్టి లబ్ధిదారుల నుండి అధిక మొత్తంలో సొమ్ములు వసూలు చేస్తు న్నారన్న విమర్శలు కూడా పెద్ద ఎత్తున సాగుతున్నాయి. రియల్ ఎస్టేట్ పెరిగి





స్థలాల విలువ పెరగడంతో ఇటువంటి దారు ణాలకు పాల్పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

పేద ప్రజలకు న్యాయం చేయండి.. కోరాడ డిమాండ్.

ఇటీవల కాలంలో కాకినాడ రూరల్ మండలం స్వామీ నగర్ 42 వ డివిజన్ లో పేద ప్రజలకు సుమారు 60 మందికి ప్రభుత్వం నుండి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. పేదలకు ఇచ్చిన పట్టాలులో 50 గజాలు స్థలం ఉందనీ కానీ పొజిషన్‌లో 38 గజాలు మాత్రమే ఇచ్చారన్నారు.ఒక సామాన్యుడు ఇల్లు నిర్మించుకోవాలని అంటే సుమారు 50 గజాల స్థలం ఉండాలని, పట్టా ప్రకారం లబ్ధిదారులకు స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థలాలు కేటాయింపులో ఏ విధమైన అధికారులు రాకుండా జన్మభూమి కమిటీ సభ్యులు స్థలాలను విడదీసి లబ్ధిదారులకు అందజేస్తున్నా రన్నారు. దీనిపై ప్రజా ప్రతి నిధులు, ఉన్నతాధికారులు విచారణ జరిపించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామా ల్లో కార్యకర్తలను ఒక కంట కనిపెట్టి వారు చేస్తు న్న అవినీతి పనులపై దృష్టి సారించి ప్రజలకు న్యాయం చేయా లని విజ్ఞప్తి చేశారు.

ప్రజలకిచ్చిన మాటకి కట్టుబడి పనిచేస్తున్నాం : గోరంట్ల



కోస్తాఎన్‌కౌంటర్, రాజ మహేంద్రవరం రూరల్ : ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ప్రజాప్రతి నిధులు ప్రజా అవసరాలు తీర్చ గలుగు తున్నామని రాజామహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. 6వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం నగరం 19 వ వార్డు అల్కట్ గార్డెన్ మున్సిపల్ పాఠశాల నందు నిర్వహించిన వార్డు సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరెక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. నిరుపేద లందరికి పూర్తి స్థాయిలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆందించటం జరుగు తుందన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు, ఇల్లు మంజూరు చేయ టం జరుగుతుందని, నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించ గలుగుతున్నామన్నారు. కార్పొరేటర్ ఆసుపత్రిలో కూడా ఉచిత వైద్యం అందిం చగలుగుతున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం చేయ డం జరిగిందన్నారు. డయాలసిస్ రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం ఆందిం చటం జరుగుతుందని, పేద విద్యార్థులందరికీ ఉచితంగా పూర్తి స్థాయి విద్య అందించ గలుగుతున్నామని ఆయన అన్నారు. రైతులకు, మహిళల గ్రూప్ సభ్యులకు రుణమాఫీ వంటి కార్యక్రమాలు నిర్వహిటం జరిగిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రంలో ఎటువంటి సమస్యలు ఉండబోవని, పంజాబ్, హర్యానా రాష్ట్రాల కంటే ఉన్నత రాష్ట్రంగా రూపుదిద్దుకొంటుదని అన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు అండగా వుండాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో 19 వార్డు కార్పొరేటర్ గొందేసి.మాదవి హరినాద్, ఏ.సి.పి.శ్రీనివాస్,ఆర్.ఐ-శ్రీనివాసరావు,ఏ.ఈ-ప్రకాష్ రావు,సి.ఓ సాయి, ఏలూరు.వెంకటేశ్వరరావు, గుత్తుల అప్పారావు, పాల్గొన్నారు. అంతకుముందు సభలో చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్ కార్డులు పంపిణి చేశారు.



34 రోజులపాటు మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాలు

26న సినీనటుడు నరేష్, 2న నటి రాజ్యలక్ష్మిలకు సత్కారం



కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో అమ్మలగాన్న అమ్మ.. భక్తుల పాలిట కొంగు బంగారు తల్లి శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 55వ వార్షిక మహోత్సవాలు 34 రోజులపాటు జరగనున్నాయని నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం అధ్యక్షులు రామాయణం గోవిందరావు, ఉత్సవ కమిటి అధ్యక్షులు మానె పేరయ్య తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 13వ తేది నుంచి నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటి, దేవస్థానం ఆధ్వ ర్యంలో అమ్మవారి 55వ వార్షిక మహోత్సవాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు ఈ ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది జనం ఈ ఉత్సవాలు తిలకించడానికి తండోపతండాలుగా భక్తులు విచ్చేస్తారని అలాగే ఈనెల 13 నుంచి ఫిబ్రవరి 15వ తేది వరకు మొత్తం 34 రోజులపాటు కళ్ళు చెదిరే విద్యుత్ అలంకరణాలు, భక్తి పారవశ్యం నింపే భజనలు... హుషారేత్తించే సినీ గీతాలు, కోలాటాలు, న ృత్యాలు, పౌరాణిక, జానపద నాటకాలు, సినీ, నాటకరంగ ప్రముఖులకు సన్మానాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో 26 పౌరాణిక నాటకాలు, 4 బుర్ర కథలు, 6 హరికథలు, 20 కూచిపూడి భారత న ృత్యాలు, 6 మ్యూజికల్ నైట్స్, 7 ఆర్కెస్ట్రా లు నిర్వహిస్తున్నామని తెలిపారు. , ఫిబ్రవరి 3వ తేదిన సినీనటి రాజ్యలక్ష్మి (శంకర భరణం ఫేమ్) లను సువర్ణ కంఠభరణంతో సత్కరిస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదిన అఖండ అన్న సమారాధన జరుగుతుందని తెలిపారు. సుమారు రూ. 90 లక్షలతో ఉత్సవాలను వైభవంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. 13న మధ్యాహ్నం గ్రామోత్సవాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, సాయంత్రం ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ కోటికలపూడి ప్రారంభిస్తారని ఉత్సవ కార్యదర్శి కొప్పుల సత్యనారాయణ మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ సంవత్సరం లేటెస్ట్ టెక్నాలజీతో విద్యుత్ దీపాలు లైటింగ్ వన్ డే కలెక్షన్ భక్తులకు ఆకర్షించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని ఈ ఉత్సవాలకు మావుళ్ళమ్మ దేవస్థానం వారు 12 లక్షల రూపాయలు మాకు అందజేస్తారని అదేవిధంగా పోలీస్ డిపార్ట్మెంట్ మున్సిపాలిటీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ రెవిన్యూ ఈ ఉత్సవాలకి పూర్తిగా సహకరిస్తున్నారని భీమవరం పట్టణంలో అతిరథమహారథులు కూడా పూర్తి సహకారం అందిస్తున్నారని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలకొండ గా అన్ని జాగ్రత్తలు తీసుకున్నా మని వారు తెలిపారు. కార్యక్రమంలో నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటి సభ్యులు అడ్డాల రంగారావు, కాగిత వెంకట రమణ, కొప్పుల సత్యనారాయణ, తుటారపు ఏడుకొండలు, కొప్పుల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

చర్మ క్యాన్సర్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమందిని భయపెడుతున్న వ్యాధి క్యాన్సర్ . ప్రస్తుతం క్యాన్సర్ చాలా ప్రాణాంతకమైన వ్యాధిగా మారిపోయింది. ఎందుకంటే క్యాన్సర్ వచ్చినట్టు గుర్తించటం చాలా కష్టం. మన శరీరంలోని ఏ భాగంలో అయిన క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మన శరీరంలో కొన్ని అవయవాల్లో కణాలు సరైన పద్ధతిలో కాకుండా అస్తవ్యస్తంగా అభివ ృద్ధి చెందితే ఆ చోట క్యాన్సర్ గడ్డలు పెరిగే అవకాశం ఉంది. క్యాన్సర్ వ్యాధి మెల్లమెల్లగా పెరుగుతూ ఉండే వ్యాధి, దీనిని మొదటి దశలోనే గుర్తిస్తే నయం చేయడానికి వీలుంటుంది. చివరి స్టేజి లలో ఉంటే క్యాన్సర్ వ్యాధి నుండి ప్రాణాలని కాపాడటం చాలా కష్టం. క్యాన్సర్ వ్యాధి మొదటి స్టేజిలోనే ఉన్నప్పుడే కొన్ని లక్షణాల ద్వారా మనం కనిపెట్ట వచ్చునని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త పి మహమ్మద్ రఫి తెలిపారు.

లక్షణాలు


జీర్ణాశయంలో రక్తస్రావం, కడుపులో నొప్పి, ఆహారం తీసుకోవటంలో ఇబ్బంది, పేగు కదలికలు సరిగా లేకపోవటం, మలంలో రక్తం పడుతున్న, శరీరంలో ఎక్కడైనా అసాధారణంగా గడ్డలు వస్తే వాటిని చెక్ చేయించాలి. శరీరంలో నిర్దిష్టమైన భాగాల్లో విపరీతమైన నొప్పి ఉంటుంది. ఏ కారణం లేకుండా బరువు సడెన్‌గా తగ్గుతుంటే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకున్నా లేదంటే ఆహారాన్ని మింగే సమయంలో గొంతులో మంట, 3 వారాల కన్నా ఎక్కువ దగ్గుతో బాధపడుతున్నా, చర్మంపై ఉండే మచ్చల్లో సడన్‌గా మార్పులు వచ్చిన ఎందుకంటే క్యాన్సర్ ఉంటే చర్మంపై ఉండే మచ్చల పరిమాణం, రంగు తదితరాల్లో మార్పులు వస్తాయి. అవి కూడా సడెన్‌గా వస్తాయి. దీంతోపాటు ఆ ప్రాంతంలో దురదలు వస్తాయి. రక్తస్రావం కూడా అయ్యేందుకు వీలుంటుంది. శరీరంలో ఎక్కడైనా అసాధారణంగా గడ్డలు వస్తే వాటిని చెక్ చేయించాలి. అవి క్యాన్సర్ కణతులు అయి ఉండవచ్చు. కొన్ని సార్లు కొవ్వు కణతులు కూడా ఏర్పడుతాయి. వాటితో ఇబ్బందేమీ ఉండదు. కాని పై లక్షణాలలో ఏ ఒక్కటి మీలో ఉన్న.. మీరు వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

అది ఖచ్చితంగా క్యాన్సర్ అవ్వొచ్చు లేదా, మాములు అనారోగ్య సమస్య కావొచ్చు. కానీ ఈ లక్షణాలన్నీ క్యాన్సర్ వ్యాధిని గుర్తించడానికి ఉపయోగపడుతాయి.కానీ క్యాన్సర్ కణతులు అయితే మాత్రం జాగ్రత్త వహించాల్సిందే. చాలారకాల చర్మవ్యాధులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మరింత జటిలంగా తయారవుతాయి .క్రమేపీ అవి మొండివ్యాధులుగా మారి క్యాన్సర్‌కు కూడా దారి తీయవచ్చు. అజాగ్రత్తగా ఉంటే క్యాన్సర్‌గా పరిణమించే ఈ చర్మక్యాన్సర్ వ్యాధులు పై అవగాహణ అవసరమని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. శరీరంలో ఇమ్యూనిటీ బాగా తగ్గటం, ఎక్కువగా కార్టికో స్టీరాయిడ్ వాడటం, కొంత జన్యుసంబంధం,కొన్ని రకాల ఇన్ఫెక్షన్లవల్ల చర్మక్యాన్సర్లు వచ్చే అవకాశం ఉంది. ఏమార్పు వచ్చినా చిన్నదే కదా అని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుని సంప్రదించి తగుసలహా పొందటం మంచిది. ఇదే విధంగా ఏ మార్పు గమనించినా క్యాన్సరేమో అని భయపడకుండా అది అసలు క్యాన్సరా లేక సాధారణ చర్మవ్యాధా అను విషయాలు వైద్యునిపుణులను సంప్రదించి ఆరోగ్యలను కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి మహమ్మద్ రఫి తెలిపారు.

ముందు జాగ్రత్తలు

ముఖ్యంగా కల్తీ ఆహర పదార్థాల పై అవగాహణ కలిగి ఉండాలి. కల్తీ నివారణలో , కాలుష్య నివారణలోను సామా జికంగా ప్రతి ఒక్కరు భాగస్వాములై కల్తీ ఆహార పదార్థాల ను నివారించుకోని ,కాలుష్యం లేని గాలి (ఆక్సి జన్)తో మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక కార్య కర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. దినచర్యలో యోగ వ్యాయామాలు, ధ్యానం చేస్తూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి. కలుషితం లేని మంచి నీరు, నిద్ర ,మంచి ఆహారం తీసుకోవాలి. మంచి ఫ్యామిలి డాక్టర్ ను ఎంచుకోండి మాటి మాటికి వైద్యులను మార్చకండి. మీతత్వం తెలిసిన మీ కుటుంబ వైద్యుని సంరక్షణ లో **ఆరోగ్యాన్ని కాపాడుకోండి.**

మన ఇంటి చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి .అప్పుడే మనం వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటాము. ఎక్కువగా అలోచనలు చేసి మానసిక స్థైర్యం కోల్పోకుండా ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.



సామాజిక కార్యకర్త డోన్ పి మహమ్మద్ రఫి

(జనవరి నెల క్యాన్సర్- చర్మ కాన్సర్‌పై అవేర్‌నెస్ మంత్ సందర్భంగా..)

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20